

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 7 అక్టోబరు 2025 పేజీలు 8


## రాజాపూర్ మండలంలో
# జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

- మండల కేంద్రం లో పి.హెచ్.సి, అంగన్ వాడి , చౌకధర దుకాణం,జడ్.పి. ఉన్నత పాఠశాల, తహశీల్దార్ కార్యాలయం ను తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్, (రాజాపూర్) సూర్య ప్రతినిధి:** పి.హెచ్.సి డాక్టర్ లు,వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ రాజాపూర్ మండలం లో విస్తృతంగా పర్యటించి పలు ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేశారు. మండల కేంద్రంలో పీ.హెచ్. సి, అంగన్వాడి కేంద్రం, చౌక ధర దుకాణం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తహశీల్దార్ కార్యాలయం ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు

తొలుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేశారు. ఓ.పి. వివరాలు అడిగి అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి.లో రికార్డ్ లను పరిశీలించారు. వైద్య సిబ్బంది వివరాలు గురించి తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్స్ లేరని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మందుల స్టాక్ పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలు గురించి ఆరా తీశారు. వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మండల కేంద్రం లో అంగన్వాడీ కేంద్రం-4ను తనిఖీ చేశారు. ఎంతమంది పిల్లలు, గర్భిణీలు బాలింతలు వస్తున్నారు అని ఆరా తీశారు. పిల్లలు బలహీనంగా ఉన్నారు పిల్లలకు బాలామృతం, గుడ్లు ఇస్తున్నారా. పిల్లల కోసం వండిన అన్నం, పప్పు, గుడ్లు ను పరిశీలించారు. పప్పులో కొద్దిగా ఆకుకూర తక్కువ ఉంది అన్ని చెప్పారు. అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీ లు ,బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు. పర్యటనలో బాగంగా చౌక ధర దుకాణం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను పరిశీలించారు. అక్కడికి వచ్చిన జనాలతో మాట్లాడుతూ బియ్యం ఎలా ఉన్నాయి ? మంచిగానే ఉన్నాయి లబ్ధిదారులు కలెక్టర్ కు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ముందుగా పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఏంటి ఇంత తక్కువ మంది ఉన్నారు మొత్తం విద్యార్థులు హాజరు గురించి తెలుసుకున్నారు..

10వ తరగతిలో విద్యార్థుల సంఖ్య,ఉత్తీర్ణత శాతం ఫలితాలు గురించి అడిగారు. ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాగించాలని, నూరు షాట్ ఉత్తీర్ణత సాధించాలని, అన్నారు విద్యార్థులతో మాట్లాడుతూ అక్షయ పాత్ర ద్వారా వచ్చిన భోజనం ఎలా ఉంది? స్పెషల్ క్లాసెస్ జరుగుతున్నాయా?, ఈరోజు ఏ క్లాస్ ఉంది ?అని విద్యార్థులను అడిగి సమాధానాలు రాబట్టారు అక్షయపాత్ర ద్వారా వచ్చిన భోజనం అంత బాగా లేదని అని స్పెషల్ క్లాస్ జరుగుతున్నాయని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు. ఏ ఏ సబ్జెక్టుల లో ఇబ్బందిగా ఉంది అని అడిగారు. గణితశాస్త్రం, భౌతిక శాస్త్రం కొంత కఠినంగా ఉన్నాయని తెలిపారు. 10వ తరగతి తెలుగు మీడియం లో హిందీ పాఠ్యాంశాలు చదివించారు. తర్వాత తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో వివిధ పనుల నిమిత్తం ముఖ్యంగా ఆదాయ,కుల ధృవీకరణ పత్రాలకు ఎక్కువ సంఖ్యలో ప్రజలు రావడం కలెక్టర్ గమనించారు.కుల,ఆదాయ ధృవీకరణ పత్రాల జారీ కి మీరు "మీ సేవ" ద్వారా దరఖాస్తు చేసుకుంటే జారీ చేయడం జరుగుతుందని,కార్యాలయ చుట్టి తిరగవలసిన అవసరం లేదని తెలిపారు

రిజిస్ట్రేషన్స్ గురించి తెలుసుకున్నారు భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా భూ సమస్యలను పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆమె ఆదేశించారు.కలెక్టర్ వెంట మండల అధికారులు ఉన్నారు.

# ప్రజలకు ఆదర్శంగా ఉండాలి.
## - ఎస్పీ జానకి



**పాలమూరు సూర్య న్యూస్:** బాధ్యతాయుత మైన వైద్య వృత్తిలోకి అడుగుపెట్టిన వైద్య విద్యార్థులు ప్రజలకు ఆదర్శంగా నిలవాలని ఎస్పీ.డీ.జానకి సూచించారు. సోమవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎం బి బి ఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులు, తల్లిదండ్రులకు ఏర్పాటుచేసిన ఓరియెంటేషన్ లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.యాంటీ ర్యాగింగ్, మాదకద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలని తల్లిదండ్రులు, పిల్లల ప్రవర్తన, స్నేహ వాతావరణం, అలవాట్లపై ఎప్పటికప్పుడు దృష్టి ఉంచాలని సూచించారు. బైక్ పై ప్రయాణించే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మాదకద్రవ్యాల వాడకం ప్రమాదకరం అని, ఎంతోమంది జీవితాన్ని చీకటిలోకి నెడుతుందన్నారు. ర్యాగింగ్ లేదా డ్రగ్స్ వంటి నేరాలకు దూరంగా ఉండి, మీ లక్ష్యాల వైపు దృఢనిశ్చయంతో సాగాలని సూచించారు.మితిమీరిన ప్రవర్తన ఎదురైనట్లయితే వెంటనే 100 నంబర్‌కి లేదా కాలేజీ యాంటీ ర్యాగింగ్ కమిటి, సంబంధిత పోలీస్ స్టేషన్‌కి ఫిర్యాదు చేయాలని" సూచించారు.కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర, అకడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్మయి, మహబూబ్ నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్, వుమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్‌చార్జ్ రాఘవేందర్, కాలేజీ ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు, షీ టీమ్, ఏ హెచ్ టి యు కళాబృంద సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతన్నల కష్టాలు
# ఆ స్వాము లకు ఆదయం

- కాసులు కక్కుర్తి కై కృత్రిమ కొరత సృష్టి
- ప్రకృతి ప్రతాపానికి బాధితులు రైతన్నలు
- అధిక ధరలు, వడ్డీల ఉచ్చులో రైతులు





**సూర్య రూరల్, నాగర్ కర్నూల్ :** రైతన్నలకు యూరియా అత్యవసరమని తెలిసి అందని కాడికి దండుకోవడానికి కొందరు ఫర్టిలైజర్స్ యజమానులు లక్ష్యంగా పెట్టుకున్నారని బహిరంగంగానే రైతులు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోతుంది. ఇటీవల కాలంలో అచ్చంపేట నియోజకవర్గం లోని అధిక ధరకు యూరియా అమ్ముతున్నారని వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారు. నాగర్ కర్నూల్ మండలంలోని గుడిపల్లి గ్రామంలో ఓ ఫర్టిలైజర్స్ దుకాణంలో అధిక ధరకు యూరియా అమ్ముతున్నారని ప్రజావాణిలో కలెక్టర్ కు రైతులు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది.

## స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించాలి - మాజీమంత్రి లక్ష్మారెడ్డి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించేలా పార్టీ శ్రేణులు సమిష్టిగా,పట్టుదలతో పని చేయాలని మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా.లక్ష్మారెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రానికి సమీపంలో గల తిరుమల హిల్స్ లక్ష్మారెడ్డి క్యాంప్ ఆఫీసులో మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా,ఆయన మాట్లాడుతూ.. గతంలో మన ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాంతమంతా పాడిపంటలతో సశ్యామలంగా ఉండేదని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేవారని,కానీ రెండేళ్లకే కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని,దీనిని ఎన్నికల్లో చూపించేలా మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని,ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డు అందజేసి కాంగ్రెస్ వైఫ ల్యాలను ప్రజలకు తెలియజెప్పాలని,త్వరలోనే మన పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తామని,బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కూడా పార్టీ కార్యకర్తలను అందర్నీ సమన్వయం చేసుకుంటూ,పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ఉంటూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కార్యకర్తలందరూ సమిష్టిగా పార్టీ గెలుపుకు కృషి చేయాలని,ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఎగరాలని మండల బీఆర్ఎస్ ముఖ్యనాయకులకు,కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడెమోని నర్సింహులు,మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,నాగిరెడ్డి,మాజీ ఎంపీపీలు శ్రీనయ్య,అనంతయ్య,ప్రతాప్,గండు చెన్నయ్య,పురుషోత్తం, సంతోష్ రెడ్డి,మెండే లక్ష్మయ్య,ముంత యాదయ్య, రాంప్రసాద్, కృష్ణయ్యగౌడ్, చందర్ నాయక్, మెండే శ్రీను, తదితరులు హాజరయ్యారు.

## స్థానిక ఎన్నికల ప్రక్రియలపై శిక్షణ కార్యక్రమం



**రేవల్లి సూర్య న్యూస్:** రాబోయే స్థానిక ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పిఓ, ఏపీఓలకు రేవల్లి మండల కేంద్రంలోని హైస్కూల్లో మాస్టర్ ట్రైనర్స్ కృష్ణయ్య, బస్తీ రాముడు శిక్షణ కార్యక్రమం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా వ్యవహరించి పనిచేయాలన్నారు. పోలింగ్ ముందు, మధ్యలో ముగింపులో చేయవలసిన పనులపై ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ఈ శిక్షణ పిఓ, పిఓలకు పోలింగ్ ప్రక్రియలో కీలకమని భావించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రిటర్నింగ్ ఆఫీసర్ రాణి, ఎంపీడీవో నరసింహా రెడ్డి, ఎంఈఓ బాల్ రెడ్డి, తహశీల్దార్ లక్ష్మీదేవి పాల్గొనడం జరిగింది.

## ఎంవీఎస్ విద్యార్థి అసిస్టెంట్ ట్రెజరీ అధికారిగా ఎంపిక



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2014 సంవత్సర బ్యాచ్ విద్యార్థి ఎం బి హరికృష్ణ డిగ్రీలో బి కం పూర్తిచేసి 2025 లో నిర్వహించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ -1 ఫలితాల్లో ఎ టీ ఓ -అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ గా ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డా కె.పద్మావతి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.వనపర్తి జిల్లా కేంద్రంలో ఏ టీ ఓ గా విధులు నిర్వహిస్తున్నారు. కళాశాలలో ప్రిన్సిపల్,భూదాన సిబ్బంది హరికృష్ణ ను సన్మానించి అభినందనలు తెలిపారు.

## దొంగ కుల ధృవీకరణ సర్టిఫికెట్లపై సమగ్ర విచారణ - కలెక్టరేట్ ఏవో కు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయ వాది రఘువీర్ యాదవ్ వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రాబోయే స్థానిక ఎన్నికలల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేయు అభ్యర్థు కొందరు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుండి అంతకు ముందు నుండి క్రిస్టియన్స్, కన్వర్టెడ్ క్రిస్టియన్స్, కన్వర్టెడ్ ముస్లింలు తమను తాము ఎస్సీలుగా, బీసీలుగా ఆచరిస్తున్నట్లు దొంగ సర్టిఫికెట్లు తీసుకున్నట్లు తెలిసిందని వాటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ కోరారు.తహసీల్దార్ కి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ఏవో జయసుధకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలల్లో తప్పుడు కుల సర్టిఫికెట్ తీసుకొని ప్రభుత్వ అధికారులను ఎలక్షన్ కమిషన్ ను తప్పుదోవ పట్టించి ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వీరికి కొన్ని రాజకీయ పార్టీలు వత్తా సు పలికి తమ అభ్యర్థులుగా ప్రకటింపజేసుకునే ప్రయత్నా లు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే మతం మారి హిందూ మతాన్ని విడిచిపెట్టి క్రిస్టియన్స్ గా ప్రతి ఆదివారం చర్చిలకు పోయి క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్న కొందరు హరిజనులు మాల మాదిగలు ఇంకా హిందూ మతంలోనే ఉన్నట్లు తమకు ఎస్సీ సర్టిఫి కెట్లు తీసుకున్న వారిని గుర్తిం చాలని కోరారు. హైకోర్టులు, సుప్రీంకోర్టు కూడా హిందూ మతం మారిన హరిజన, గిరి జనులను ఎస్సీలుగా, ఎస్టీ లుగా, బీసీలుగా గుర్తించ రాదని స్పష్టమైన తీర్పులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. మతం మారిన హరి జనుల, గిరిజనుల నుండి నిజమైన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం కలిగే ప్రమాదం ఉందన్నారు. నిజమైన హరి జన, గిరిజన, బడుగు బల హీన వర్గాలకు న్యాయం జర గాలంటే అధికారుల పరిధిలో ఉన్న అన్ని రకాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో కుల సర్టిఫికెట్లను స్పష్టంగా క్షేత్ర స్థాయి విచారణ చేసి అసలై న ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు న్యాయం జరిగే విదంగా ఇదివరకు తీసుకున్న తప్పు డు కుల సర్టిఫికెట్లను రద్దు చేయాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి బిజెపి జిల్లా అధ్యక్షులు : కె సత్య యాదవ్





**దామరగిద్ద సూర్య న్యూస్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక స్థానాల్లో గెలిచి సత్తా చాటాలని నారాయణపేట జిల్లా బిజెపి ఆద్యక్షులు సత్య యాదవ్ అన్నారు.సోమవారం దామరగిద్ద మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పతకాలను ప్రజలకు వివరించి అత్యధికంగా ఎంపిటిసి లు,సర్పంచులు గెలుపించుకోవడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ కోరారు.అనంతరం ఎంపీటీ సీ,సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాలకు పోటీ చేయాలను కున్న ఆశావహులు వాళ్ళ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.ఈ పేర్లను పార్టీ సర్వే చేయించి తుది జాబితా విడు దల చేస్తారని పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు గోపాల్ రావు ,వెంకటయ్య ,బిజెపి మాజీ అధ్యక్షులు సత్యనారాయణ, కందేన్ పల్లి మాజీ ఎంపిటిసి అంజిలయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిది: జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి రూరల్ సూర్య :** వనపర్తి మండలం సవాయి గూడెం గ్రామ మాజీ సర్పంచ్ సాని నాగిరెడ్డి మరణ వార్త కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు నాగిరెడ్డి పార్థివ దేహనికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సవాయిగూడెం గ్రామమానికి 18 సంవత్సరాలు సర్పంచిగా నియామకమై గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. నాగిరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని తెలిపారు. నాగిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. . నాగిరెడ్డి లేని బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమం లో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి మండల్ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్ , సీనియర్ నాయకులు హరిబాబు రెడ్డి, ధర్మారెడ్డి, ఎంట్ల రవి, విజయ్ , వెంకటేష్ ,పెద్దమండది మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలే బీఆర్ఎస్ విజయానికి పునాది : మాజీ జడ్పీటీసీ అరవింద్ కుమార్

**- కాంగ్రెస్ పాలనపై మండిపడ్డ అరవింద్ కుమార్**

**- చిట్టెం రామ్మోహన్ రెడ్డి హయాంలో అభివృద్ధిని గుర్తు చేశారు**



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాలే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘనవిజయానికి పునాదిగా నిలుస్తాయని మాజీ జడ్పీటీసీ అరవింద్ కుమార్ అన్నారు. సోమవారం ఊట్కూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అరవింద్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేకపోయింది. ప్రజలు మోసపోయిన భావనతో ఆ పార్టీ నేతలను ఎక్కడికి వెళ్లినా నిలదీయడం జరుగుతోంది. ఈ వైఫల్యాలే బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు బలమైన పునాదిగా మారతాయి అన్నారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హయాంలో ఊట్కూర్ మండలంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయాలని, కాంగ్రెస్ మోసాలను ప్రతి గడప గడపకు వెళ్లి వివరించాలని ఆయన సూచించారు. ఎన్నికలు ఎప్పుడైనా జరిగినా గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ మండలంలోని మూడు ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయాలనుకునే అభ్యర్థుల పేర్లను కూడా సమావేశంలో బలపరిచారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, యువ నాయకుల మండల అధ్యక్షుడు చింతన్ పల్లి ఆనంద్ రెడ్డి, విద్యార్థి నాయకుల జిల్లా అధ్యక్షుడు కోరం శివరాజ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఒబేదూర్ రెహమాన్, వడ్ల మోనప్ప, గంగాధర్ చారి, తరుణ్ రెడ్డి, హెూటల్ కాలిక్, అభిలాష్ రెడ్డి, షేక్ షమీ, అంజి, వడ్డే హనుమంతు, ఆసిఫ్, షమీ ఉల్లా, నాగేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పహారా మధ్య మాన్యం భూమి స్వాధీన పర్చుకున్న ఆలయ కమిటీ



**లింగాల, సూర్య న్యూస్:** ఆక్రమణకు గురైన దేవాలయ మాన్య భూములను పోలీస్ పహారా మధ్య ఆలయ కమిటీ సోమవారం స్వాదిన పరుచుకుంది. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని కోమిటికుంట గ్రామ శివారులోని సర్వే నెంబర్ 165 లో 12 ఎకరాల 32 గుంటలు విస్తీర్ణం గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కు చెందిన మాన్యం భూమి గ్రామానికి చెందిన 8 మంది రైతులు ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారు. ఇట్టి భూమిపై హైకోర్టులో రైతులు, ఆలయ కమిటీ సుదీర్ఘ కాలం పాటు వాదనలను విన్న కోర్టు తగిన ఆధారాలను పరిశీలించి ఇట్టి భూమి ఆలయ కమిటీకె చెందిందని ఇటీవల తుది తీర్పు ప్రకటించింది. సోమవారం సిఐ నాగరాజు, ఎస్సై వెంకటేష్ గౌడ్ పర్యవేక్షణలో గ్రామంలో ఎటువంటి ఉద్రిక్త వాతావరణం నెలకొనకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతూ పోలీసు పహారా మధ్య ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆలయ భూమిని చదును చేసే కార్యక్రమాన్ని చేపట్టి కంచె తో సరిహద్దు ఏర్పాటు చేసే పనులు చేపట్టారు.

## ఎన్నికల నిర్వహణలో పీవో, ఏపీవోల పాత్ర కీలకం వనపర్తి ఆర్డీవో సుబ్రహ్మణ్యం



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా, సజావుగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడంలో పిఓలు, ఏపీఓల పాత్ర కీలకమని వనపర్తి ఆర్డీవో సుబ్రమణ్యం అన్నారు. ఎంపీడీవో రోజా రెడ్డి ఆధ్వర్యంలో పెబ్బేరు జడ్పీహెచ్?ఎస్? గర్ల్స్? స్కూల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్డిఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ. త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో అన్ని అంశాలను ఆయన తెలిపారు ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో తహసీల్దారు మురళీ గౌడ్, ఎంఈవో ఎస్. జయరాములు, మాస్టర్ ట్రైనర్లు కే.చంద్రశేఖర్ రెడ్డి, బి.రవికుమార్, డి. చిన్న రాములు, ఎల్లస్వామి, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పోలీసుల ప్రథమ కర్తవ్యం
### - ఎస్పీ జానకి



**పాలమూరు సూర్య న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే పోలీసుల ప్రథమ కర్తవ్యం అని, బాధితుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎస్పీ.డీ.జానకి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన మొత్తం 10 వినతిపత్రాలు స్వీకరించారు. ప్రతి పిర్యాదును పరిష్కరించాలని సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వాటిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి



గోపాలపేట, సూర్య : మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన పిచ్చుగుంట్ల రాముడు(40) గ్రామ శివారున ఉన్న చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన పిచ్చిగుంట్ల రాముడు ఆదివారం రాత్రి మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వాలని కుటుంబ సభ్యులతో గొడవపడి ఇంట్లో అందరూ నిద్రించుచుండగా తాగిన మైకంలో గ్రామ శివారులో ఉన్న చెరువులోకి వెళ్లి పడ్డాడు అయితే సోమవారం ఉదయం అటు చెరువు కట్టమీద వెళ్తున్న వ్యక్తులకు బట్టలు చెప్పులు ఆగుపించగా పోలీసులకు సమాచారం ఇచ్చారు దీంతో మృతదేహాన్ని బయటికి తీసి గుర్తించి కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఎస్సై తెలిపారు.

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ డివిజన్ ఇంచార్జీ గా కృష్ణవర్ధన్ రెడ్డి



**మదనపురం సూర్య:** జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖలీదు గ డివిజన్ల వారీగా కోఆర్డినేటర్లను నియమించడం జరిగింది, దింట్లో భాగంగా రేమత్ నగర్ డివిజన్ కు వనపర్తి జిల్లా మదనాపురంమండలం అజ్జకొల్లు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణవర్ధన్ రెడ్డి ని కోఆర్డినేటర్ గా నియమించడం జరిగింది.

## మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన మాజీ మంత్రి



**గోపాలపేట సూర్య :** మండల కేంద్రంలోని దాసరి రాజు కుమారుడు దాసరి శివశంకర్ కు ఎంబిబిఎస్ సీటు రావడంతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం రాజు ఇంటిదగ్గర శాలువాతో సన్మానించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలుపుతూ అభినందించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాలరాజు మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు శరత్ బాబు సురేందర్ రామోజీ కాజా శంకర్ స్వామి మూర్తి ఏ గోపాల్ బాబు వెంకటస్వామి మన్యం నాయక్ కాశీనాథ్ వెంకటేష్ రాజేష్ గౌడ్ శ్రీశైలం రాములు తదితరులున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### - మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలిచి సత్తా చాటాలని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్.సదాశివ రెడ్డి అన్నారు.సోమవారం నారాయణపేట మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి,డిసిసి మాజీ అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి ఆదేశాలతో సి వి ఆర్ భవన్ లో నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పతకాలను ప్రజలకు వివరించి అత్యధికంగా ఎంపిటిసి లు,సర్పంచులు గెలుచుకోవడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ కోరారు.అనంతరం ఎంపీటీసీ,సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాలకు పోటీ చేయాలను కున్న ఆశావహులు వాళ్ళ పేర్లను నమోదు చేసుకున్నా రు. ఈ పేర్లను పార్టీ సర్వే చేయించి తుది జాబితా విడు దల చేస్తారని శివ రెడ్డి తెలిపారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారంటీలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసు కెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు కోట్ల రవీందర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్, టౌన్ ప్రెసిడెంట్ సలీం, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి మండల అధ్యక్షుడు బోయ నాగరాజు ఆధ్వర్యంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎలక్షన్ల సన్నాహక సమావేశం.



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా బీజేపీ వడ్డేపల్లి మండల అధ్యక్షుడు బోయ నాగరాజు ఆధ్వర్యంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎలక్షన్ల సన్నాహక సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి జోగులాంబ గద్వాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు తపాల రామాంజనేయులు, బీజేపీ తరపున 2023లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన రాజగోపాల్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ.. రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఎందుకంటే రాష్ట్రంలో గత పార్లమెంటు ఎలక్షన్లలో ఎర్రవల్లి మండలం 1500ఓట్లు. మెజారిటీ అదే విధంగా 26 బూతులలో మెజార్టీ సాధించినది. పార్టీమిగతా పార్టీలు కన్నా బీజేపీ పార్టీకి వచ్చిన ఓట్లఎక్కువ గ్రామీప్రజలు ముగ్గ బీజేపీ వైపు చూస్తున్నారు. ప్రతి ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలకు బీజేపీ పార్టీ నుండి ఎక్కువ మొత్తంలో పోటీదారులు ఉన్నారు. ఒక్కొక్క స్థానానికి ముగ్గురు ఐదు మంది వరకు పోటీదారులు ఉండడం చాలా సంతోషం, ఎందుకంటే ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెం టీలని ఒక్క పథకాన్ని కూడా నెరవేర్చలేదు, కాంగ్రెస్ ను ఆ పార్టీ నాయకులను పార్టీ పథకాలను చూసి ఓటు వేసే వ్యక్తి లేదు. గతంలో టిఆర్ఎస్ 10 సంవత్స రాలు పాలించి కుటుంబం అవినీతి తప్ప నువ్వ నేను అంటూ కుటుంబ సభ్యులు ఉద్యోగాలు తప్ప కోట్లు అర్జించడం తప్ప రాష్ట్రంలో ప్రజలకు చేసిన పథకాలు వాళ్ళు చేసిన సంక్షేమ పథకాలు ఎలాంటివి కూడా జనాలకు అందలేదు, కాబట్టి రాబోయే స్థానిక ఎంపిటిసిలు జడ్పిటిసి స్థానాలను కచ్చితంగా బిజెపి పార్టీ గెలుస్తుందని, ఈ కార్యక్రమాల ద్వారా చెప్పడం జరిగినది. అదేవిధంగా ఈరోజుభారతదేశంలో 140 కోట్ల ప్రజానీకానికి కావలసిన జీఎస్టి పూర్తిగా తగ్గింపు చేసి దేశ ప్రజలకు దసరా కానుకగా ఇవ్వడం జరిగినది, దీనివలన ప్రజలకు వస్తు సేవలపై పూర్తిగా పన్ను తగ్గించడం జరిగినది. గ్రామాలలో వచ్చే ప్రతి సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వ పథకాలే కాబట్టి రాష్ట్ర ప్రభుత్వాలు పల్లె ప్రజలకు చేసింది ఏమీ లేదు. కాబట్టి స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సమావేశంలో తెలియజేయడం జరిగినది. ఇ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు, జిల్లా నెంబర్ రంజిత్ పటేల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ హరికృష్ణ మండల బీజేవైఎం అధ్యక్షుడు వెంకట రాములు మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు పరశురాములు జక్కిరెడ్డిపల్లి భూత్ అధ్యక్షులు రాఘవేంద్రతనగల ఎక్స్ ఎంపిటిసి నరేష్ రవి గౌడ్ నరేంద్ర గౌడ్ యేసు తదితరు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్ పై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

### ఎన్.విజయ్ కుమార్ మాదిగ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు



**ఐజ సూర్య న్యూస్ :** సోమవారం సుప్రీంకోర్టులో ఓ కేసు నిమిత్తమై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై ఓ వ్యక్తి అకస్మాత్తుగా సనాతన ధర్మాన్ని కించపరుస్తున్నావంటూ చెప్పుతో దాడి చేయడానికి పాల్పడడం హేయమైన చర్య అని జోగులాంబ గద్వాల జిల్లా మాదిగ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.విజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. చట్టాలను తుంగలో తొక్కుతూ,చట్టాలను గౌరవించకుండా దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై ఈ విధంగా దాడికి పూనుకోవడం సరికాదన్నారు.భారత న్యాయవ్యవస్థకే అవమానం అని అన్నారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠినంగా శిక్షించేందుకు చర్యలు చేపట్టాలని మాదిగ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
7 అక్టోబరు 2025

## 2 లక్ష 50 వేలు రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కె.టి దొడ్డి మండలం పరిధిలోని సిద్దోనిపల్లి గ్రామానికి చెందిన రమేష్ తండ్రి తిమ్మప్ప మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్ష 50వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాబర్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు కురుమన్న ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెలోకి దూసుకెళ్లిన డిసిఎం, తప్పిన పెను ప్రమాదం



**అలంపూర్ సూర్య న్యూస్ :** లేబర్ నివాసముంటున్న గుడిసెలోకి అర్ధరాత్రి ఒక్క సరిగా డీసీఎం దూసుకెళ్ళింది. ఈ సంఘటన జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండల పరిధిలో చోటుచేసుకుంది. కడప జిల్లా ఒంటిమిట్ట నుండి హైదరాబాద్ కు వెళ్తున్న డీసీఎం వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి 44వ జాతీయ రహదారి పక్కన కాటన్ మిల్ దగ్గర నివసిస్తున్న గుడిసెల్లోకి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో గుడిసెలో నిద్రిస్తున్న భార్యాభర్తలు భాగ్యమతి, వీరా సింగ్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరిని 108 లో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ టి . శ్రీనివాస్ రావు

**- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**



**గద్వాల సూర్య న్యూస్ :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 అర్జీలను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పరిశీలించారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## కల్లు గీత కార్మికులకు హామీలు అమలు చేయాలి



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో సోమవారం ప్రకటనలో తెలిపారు, ప్రభుత్వము కాటమయ్య రక్షణ కవచాలను విడుదల చేయాలని కోరారు. వృద్ధాప్య పెన్షన్‌ను నెలకు రూ.4 వేలుగా, ఎక్స్ గ్రేషియాను రూ.10 లక్షలుగా ఇవ్వాలని, ప్రతి గీత కార్మికుడికి మోటార్ సైకిల్, ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించాలన్నారు. జిల్లా కేంద్రాల్లో నీరా కేంద్రాలు ఏర్పాటు చేసి గౌడ గీత కార్మికులకు స్థిరమైన ఉపాధి కల్పించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

**- పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి**

**- మండల ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు**



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా బాసు హనుమంతు నాయుడు హాజరై,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమన్నారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల వారు తీవ్రఇబ్బందులు పడుతున్నారన్నారు.హామీల అమల్లో హస్తం పార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామస్థాయిలో బలంగా ఉన్నదని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిపీ,జడ్పీటీసీ,సర్పంచ్,ఎంపీటీసీల స్థానాలను దక్కించుకోవడం ఖాయమన్నారు. స్థానిక ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ వారి వైఫల్యాలను ఎండగట్టాలన్నారు.పార్టీ అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని,ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడగొట్టేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,రాజారెడ్డి,వెంకటేష్ నాయుడు,చిన్నపాడు ఆంజనేయులు,మోనేష్,శేఖర్ నాయుడు,సోమశేఖర్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,సుభాష్ రంగారెడ్డి, సీ.కె.రంగన్న,మహాదేవప్ప,చక్రిదర్ రెడ్డి,అల్లపాడు ప్రతాప్,జాంపల్లి భరత్ సింహారెడ్డి,పార్చర్ల హనుమన్న, సీతారాములు,అబ్రహాం,జాంపల్లి జనార్ధన్,తిరుమలేష్,గుంత సవరన్న,గుంత వెంకటేశ్వర్లు,రవీందర్ నాయుడు,రంగస్వామి,అంజి,రాము నర్సింహులు మరియు తాజా మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికల్లో కాంగ్రెసోలను నిలదీయండి

**- బిజెపి ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్**



**కృష్ణ సూర్య న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీ ల హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదమరిచి, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లడుగే కాంగ్రెసోలను ఎక్కడికక్కడ నిలదీయాలని బిజెపి ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 420 హామీలతో అధికారం చేతబట్టి 22 నెలలు కావస్తున్నా ఒక్కటంటే ఒక్క హామీ అమలు చెయ్యకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నిండా ముంచిందన్నారు. రైతు భరోసా ఎగ్గొట్టి,అరకోర రుణమాఫీ ,వానాకాలం పంటసాగుకు అందించాల్సిన యూరియా సకాలంలో అందించక రైతులను ఆగం చేశారని మండిపడ్డారు. ముఖ్యంగా వృద్ధులకు రూ.2 వేల నుంచి రూ.4 వేలు, వికలాంగులకు రూ.4 వేల నుంచి రూ 6 వేలకు పింఛన్లు పెంచుతామని పెంచకపోవడం సిగ్గు చేట్టన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీల నిరుద్యోగులకు యువ వికాసం పథకంతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నేటి యువత మోక్షం కల్పించకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. మహాలక్ష్మి కింద ఆడపడుచులకు రూ. 2వేల 500, విద్యార్థులుకు విద్యా భరోసా కార్డు రూ.5లక్షల పరిమితి, ప్రతి మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ హామి ఎటుపోయిందని ధ్వజమెత్తారు. అబద్ధపు హామీలతో మళ్ళీ స్థానికలో ఓట్లడుగే కాంగ్రెస్ నాయకులకు ఓట్లతోనే తగిన గుణపాఠం చెప్పి చిత్తు చిత్తుగా ఓడించాలని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి పట్టణం,నగరం వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేసి, నేరుగా నిధులను గ్రామ పంచాయతీలకు ఇచ్చిన ఘనత బిజెపి మోదీ సర్కార్ దన్ని కొనియాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలు అమలు చేసి ఓట్లడగాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను మెజారిటీతో గెలిపించాలన్ని బిజెపి ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శి తెలిపారు.

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి. - డిఎస్పీ ఎన్ లింగయ్య




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ప్రజావాణి లో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని డిఎస్పీ ఎన్ లింగయ్య అధికారులను ఆదేశించారు.ప్రతిసోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమ వారం నారాయణపేట డీఎస్పీ కార్యాలయంలో ఆయన జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ముగ్గురితో ఫిర్యాదులు స్వీకరించారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదు లపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయా లని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరు వ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి విన తులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం అందే విధంగా చూడడం జరుగు తోందని డీఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్ కి, పై ఆఫీసు లకి వచ్చే ఫిర్యాదుదారులు మధ్యవర్తులని తీసుకురా వద్దని బాధితులు మాత్రమే నేరుగా వచ్చి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని డీఎస్పీ తెలిపారు.

## రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో జిల్లాకు ఆరవ స్థానం



**మక్తల్ సూర్య న్యూస్ :** తెలంగాణ టెన్నికైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5న హైదరాబాద్ ఎల్బీ స్టేడియం టెన్నికాయిట్ గ్రౌండ్ లో జరిగిన 11వ, రాష్ట్రస్థాయి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ పోటీలలో నారాయణపేట జిల్లా బాలికలు పాల్గొని, క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి, 22 జిల్లాలు పాల్గొన్న పోటీలలో 6వ స్థానం పొందినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా టెన్నికైట్ చైర్మన్ బి.గోపాలం తెలిపారు. రిటైర్మెంట్ తర్వాత కూడా టెన్నికాయిట్, ఇతర క్రీడలకు సేవలందిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలమును రాష్ట్ర అధ్యక్షుడు రాకేష్ అగ్రవాల్, ప్రధాన కార్యదర్శి పిఎన్. వెంకటేష్ శాలువతో మెమెంటోను అందజేసి ఘనంగా సన్మానించి, అభినందించారు. అలాగే రాష్ట్రస్థాయి సీనియర్ టెన్నికాయిట్ క్రీడలలో నారాయణపేట జిల్లా ఆరో స్థానం పొంది నందుకు రాష్ట్ర ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి పి. మల్లారెడ్డి, షాట్స్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి, సైకిలింగ్ ప్రధాన కార్యదర్శి విజయకాంతరావు, నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీప, కోశాధికారి డి. రాము క్రీడాకారిణులను, పి ఈటిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి, రామ చంద్రమ్మ క్రీడాకారిణులు దివ్య, అనూష, రాధమ్మ, సౌమ్య, అంకిత, తేజస్విని శ్రావ్య శ్రీ, పాల్గొన్నారు.



# జైపూర్ జాతీయ మహా సభల్లోపాల్గొన్న పేట తపస్ నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్** : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అను బంధ జాతీయ ఉపాధ్యాయ సంఘం ఏబిఆర్ఎస్ఎం జాతీయ మహాసభలు 5,6,7 తేదీలల్లో రాజస్థాన్ రాజధాని జైపూర్ యందు కొనసాగుతు న్నాయి.ఈ మహాసభలకు నారాయణపేట జిల్లా తపస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లి కార్జున్, జిల్లా కోశాధికారి కిషో ర్ కుమార్, మక్తల్ మండల అధ్యక్షుడు రవీందర్ పాల్గొ న్నారు.ఈ మహాసభలో నూతన జాతీయ విద్యా విధానం,ఉత్తమ ఉపాధ్యా యుడు,విలువలతో కూడిన విద్య, పాఠశాలల వికాసము అనే అంశాలపై చర్చించగా దేశంలోని ప్రతి బడులలో ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని,అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కల్పించాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని తీర్మానం చేశారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### బిజెపి మండల అధ్యక్షులు జ్యోతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్** : నారాయణపేట మండలం లో వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారం భించాలని మండల బిజెపి అధ్యక్షులు జ్యోతి సాయిబన్న ఒక ప్రకటనలో అధికారులను కోరారు.ఈ సారి భారీ వర్షాల కు పత్తి పంట పూర్తిగా దెబ్బ తిందని మిగిలిన పంటను కొనుగోలు చేసేందుకు ప్రభు త్వం ఇప్పటి వరకు కేంద్రాల ను ఏర్పాటు చేయలేదని అన్నారు. పత్తి రైతు వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని దిగుబడిలేక నష్టపోయారని అన్నారు.మిగిలిన పంటను అయినా మద్దతు ధరకు కొను గోలు చేసేందుకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాం డ్ చేశారు.అలాగే పత్తి రైతుల ను ఆదుకోవడం కోసం పంట నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు.

### ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పి ఏ చిట్టెం మాధవరెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్** : నారాయణపేట జిల్లా కేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న తకీ బాబా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఖావాలి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకు లుపాల్గొన్నారు.స్థానిక ఎమ్మె ల్యే డాక్టర్.చిట్టెం. పర్ణిక రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డిల ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వ్యక్తి గత పి. ఏచిట్టెం.మాధవ్ రెడ్డి దర్గా ఉత్సవాల్లో పాల్గొని వారి తరపున చాదర్ (గలీఫె) ,పూ లు సమర్పించిన అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా దర్గా పిఠాధిపతి సయ్యద్ గయ సుద్దీన్ ఖాద్రి కాంగ్రెస్ పార్టీ నాయకులను, ఎమ్మెల్యే పి.ఏ చిట్టెం. మాధవ్ రెడ్డి లను ప్రత్యేకంగా పూల దండ, శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం,సీనియర్ నాయకులు జి. సుధాకర్,గందే. చంద్ర కాంత్,మహిముద్ ఖురే షి,సతీష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ మారుతీ,రహమాన్ చాంద్, హసనుద్దీన్,హైమద్ లాటి, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం

### ఎం బీ సి కులాల జిల్లా అధ్యక్షుడు : జోగి రాజు



**దామరగిద్ద సూర్య న్యూస్** : కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల పట్ల నిజమైన చిత్త శుద్ధి తో ఉందని వారిని రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చేయాలన్న చిత్తశుద్ధి కి ఇది నిదర్శనం అని ఎంబిసి కులాల అధ్యక్షులు జోగి రాజు పేర్కొన్నారు.అగ్రవర్ణమైన సీఎం రేవంత్ రెడ్డి మంత్రి వర్గం బిసి రిజర్వేషన్ల అమలు కోసం అహర్నిశలు కృషి చేసారన్నారు.బిసి సమాజం పక్షాన, కాంగ్రెస్ పార్టీ తరపున వారికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసీలు జడ్పీటీసీలుగా సర్పంచ్ లుగా బీసీలను గెలిపిద్దాం అని పిలుపునిచ్చారు.

## అజ్జకొల్లు పేదింటి వైష్ణవికి గోల్డ్ మెడల్

- హర్షం వ్యక్తం చేసిన అజ్జకొల్లు గ్రామస్తులు..
- పేదింటి బిడ్డ కల నెరవేరిన వేళ...



**మదనాపురం సూర్య:** యువత తలుచుకుంటే ఎంతటి సాహసానికైనా దిగుతారు.పేద,ధనిక,ఆడ,మగ అనే భేదాలు లేకుండా కష్టపడితే పేదింటి బిడ్డ కూడా సాధించలేనిది ఏమి ఉండదు.ఇక తాజాగా పేద కుటుంబానికి చెందిన ఓ యువతి ఇండియా స్థాయిలోనే పేరు తీసుకొచ్చింది.ఇప్పుడా గ్రామస్థులు ఆ యువతి పేరు చెబుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఏకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మొదటి బంగారు పతకం అందుకొని అందరిచేత శెభాష్ అనిపించుకుంటుంది. వనపర్తి జిల్లా మదనాపురం మండలం అజ్జకోల్లు గ్రామానికి చెందిన కరిక పద్మ నాగేష్ యాదవ్ దంపతుల కుమార్తె వైష్ణవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లాక్ రాజ్ ఛాంపియన్ ఫస్ట్ సీనియర్ సౌత్ జోన్ – 2025 ఆంధ్రప్రదేశ్ లో గోల్డ్ మెడల్ సాధించింది. పేదింటి బిడ్డ గోల్డ్ మెడల్ సాధించడం అభినందించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్జకొల్లు గ్రామానికి వైష్ణవి గోల్డ్ మెడల్ సాధించినందుకు అభినందించి,ఘనంగా సన్మానించారు.వైష్ణవి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, సాయిబాబా, మాజీ సర్పంచ్ సత్యం,రాజిరెడ్డి,కుర్వ నరసింహ, మహేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం ..



**మక్తల్ సూర్య న్యూస్ :** లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్యాంజనేయులు తెలిపారు. డిస్టిక్ విజన్ చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు, పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సహకారంతో దాదాపు 60 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు అవసరమైన 30 మందిని పాలమూరు కంటి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు వేలాదిమంది కంటి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం తో పాటు ఇతర అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ మామిళ్ళ పృథ్వీరాజ్, సీనియర్ సభ్యులు డివి చారి, అంబాదాస్ రావు, కట్టా వెంకటేష్, మఠం వాదిరాజ్, కంటి వైద్య నిపుణులు జ్యోతి, సిబ్బంది ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ దేవరకొండ కు తృటిలో తప్పిన ప్రమాదం



**అలంపూర్ సూర్య న్యూస్** : జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం సీడ్ కాటన్ మిళ్ళు సమీపములో సినీ హీరో విజయ్ దేవరకొండ కారుకు యాక్సిడెంట్... మేనేజర్ రవికాంత్ యాదవ్, డ్రైవర్ అందే శ్రీకాంత్ కలిసి విజయ్ దేవరకొండ పుట్టపర్తి వెళ్లారు. అనంతరం తిరిగి హైదరాబాద్కు కారులో బయల్దేరారు. అయితే గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం 44వ జాతీయ రహదారి వరసిద్ధి వినాయక పత్తి మిల్లు దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. నందికొట్కూరు నుంచి పెబ్బేరుకు పశువులను తీసుకొని వెళ్తున్న బస్సు సడన్ బ్రేక్ వేయడంతో బొలెరో వాహనాన్ని విజయ దేవరకొండ వాహనం ఢీకొంది. దీంతో విజయ్ దేవరకొండ కారు పాక్షికంగా దెబ్బతింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ అందే శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఘటన అనంతరం మరో కారులో విజయ్ దేవరకొండ హైదరాబాదుకు వెళ్లారు.

## సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి సీజెఐ గావాయ్ పై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు రాజు మాదిగ ఐజ



**ఐజ సూర్య న్యూస్ :** రాజ్యాంగ బద్ద మైన న్యాయ వా దా వృత్తి లో ఉన్నా ఒక లాయర్ గౌరవ అత్యున్నత న్యాయ వ్యవస్థ కు ప్రధాన న్యాయ మూర్తి గా ఉన్న సీజె ఐ గావాయ్ పై చెప్పు తో దాడికి యత్నించడం సిగ్గు చేటు దేశం లో దర్మం పేరుతో అధర్మంగా దాడులు చెయ్యడం ఏమిటీ? ఈ దేశం లో సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తికే రక్షణ లేదంటే అణగారిన వర్గాల పై వివక్షా ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవొచ్చు, తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ విషయం పై కఠిన మైన చర్యలు తీసుకోవాలి, న్యాయ మూర్తి పై చెప్పు తో దాడికి పాల్పడిన ఆ లాయర్ ను న్యాయవాది వృత్తి నుండి శాశ్వితంగా తొలగించాలి. అతడి పై దేశ ద్రోహం కేసు లు పెట్టాలి. సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి గారి పై దాడి అంటే, దేశ న్యాయ వ్యవస్థ పై ఈ దేశ రాజ్యాంగం పై దాడి చేసినట్లే ఈ సంఘటన దేశం లోని షెడ్యూల్డ్ కులాల మనోబావాలను ఎంతో గాయపరుస్తుంది. కావున తక్షణమే బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. 25

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల పక్షాన పోరాడే సీపీఎం అభ్యర్థులను గెలిపించండి

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి : జి వెంకట్రామ్ రెడ్డి



**దామరగిద్ద సూర్య న్యూస్ :** దామర్ గిద్ద మండల పరిధిలోని క్యాతన్ పల్లి గ్రామంలో సీపీఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శివకుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, గోపాల్ హాజరై మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ లుగా పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్ర జెండాకు ప్రజలు మద్దతుగా నిలవాలని పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ఇట్టి సమావేశంలో మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్,నాయకులు మహేష్ కుమార్ గౌడ్, జోషి, రామకృష్ణ, శివకుమార్, మహముద్ అలీ, లాలప్ప, మోహన్, హన్మంతు, నర్సిహులు, అరుణ్, బాలరాజ్, మొగులప్ప, శ్రీనివాస్, నర్సప్ప, మహేష్, కనకప్ప, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో లేని కోర్టు భవనం

## - వనపర్తి ప్రజలకు అసౌకర్యం
## - మున్నూరు రవీందర్ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు







**వనపర్తి, సూర్య న్యూస్:** జిల్లా కేంద్రానికి దూరంగా నూతన కోర్టు భవనాన్ని నిర్మించడం పేద ప్రజలకు భారంగా మారుతుందని, అందరికీ అందుబాటులో ఉండేలా కోర్టు నిర్మాణం జరగాలని వనపర్తి మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ పేర్కొన్నారు. నాగవరం గ్రామ శివారులో 10o2 కోర్టు భవనాల నిర్మాణానికి శంకుస్థాపన జరిగిన విషయంపై సోమవారం స్పందించిన ఆయన, వృద్ధులు, పేదలు కోర్టుకు చేరలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వనపర్తి నడిబొడ్డులో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కోర్టు భవన పరిసరాల్లోనే కొత్త భవనాన్ని నిర్మించాలని గతంలో పలు వినతిపత్రాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. వనపర్తి ఎమ్మెల్యే కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని తెలిపారు. నాగవరం ప్రాంతంలో అభివృద్ధికి అవకాశాలులేవని, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నూతన కోర్టు భవన నిర్మాణంపై పునరాలోచన చేయాలని రాష్ట్ర న్యాయమూర్తులకు విన్నవించామన్నారు. "అందమైన భవనం ప్రజలకు అందుబాటులో లేకపోవడం బాధాకరం" అని ఆయన అభిప్రాయపడ్డారు.

# వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు.. పట్టించుకోని అధికారులు

**రేవల్లి సూర్య :** రేవల్లి మండల కేశంపేట్ కొత్త తండా లో మిషన్ భగీరథ మంచినీరు పైపు లీకేజీ అయి నెల రోజుల నుంచి నీళ్లు వృథాగా పోతున్నాయి. ఊరు మధ్యలో రోడ్డుపై నీరు ఏరులై పారుతున్నాయి. అయినా కూడా మిషన్ భగీరథ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మిషన్ భగీరథ ఏఈ పట్టించుకోకపోవడం పై అలాగే స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ లకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని వనపర్తి సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్ సోమవారం మండిపడ్డరు. నెల రోజుల నుండి నీరు వృథాగా పోతున్న పట్టించుకోకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులకు ప్రజలు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని వాపోయారు. ఓ వైపు గ్రామాల్లో నీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇలా నీటిని వృథా చేయడమేంటని ప్రశ్నస్తు న్నారు. మండలంలో మిషన్ భగీరథ నీరు రాక మహిళలు బిందెలు తీసుకొని నిరసన తెలిపే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులు ఇప్పటికైనా స్పందించి మరమ్మతులు చేపట్టాలని తిరుపతి నాయక్ అలాగే గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





# స్థానిక సంస్థలలో ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి:

## - బిజెపి మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి నాయకులకు పిలుపునిచ్చారు. సోమవారం మల్దకల్ మండల కేంద్రంలో స్థానిక ఎంపిటిసి, జెడ్పిటిసి ఎలక్షన్ లో భాగంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎన్నికల కన్వీనర్ ఎస్ రామచంద్ర రెడ్డి హాజరై, ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ నాయకుడు బిజెపి చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో వార్డు మెంబర్, స్థాయి నుండి జెడ్పిటిసి స్థానం వరకు పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త, సైనికుడులా పనిచేసి మండలంలో బిజెపి జెండా ఎగర వెయ్యాలన్నారు. బిజెపి మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ: రాష్ట్రంలో గత పార్లమెంట్ ఎలక్షన్ లో మండలంలో 5000 మెజార్టీతో ఓట్లు వచ్చాయి. 52 బూతులలో బిజెపి పార్టీ మెజార్టీ సాధించినది. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు మగ్గు చూపుతున్నారు. ప్రతి ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలకు బిజెపి పార్టీ నుండి ఎక్కువ మొత్తంలో పోటీదారులు ఉన్నారు. ఎందుకంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలని ఒక్క పథకం కూడా నెరవేర్చలేదు. కాంగ్రెస్ ను ఆ పార్టీ నాయకులను పార్టీ పథకాలను చూసి ఓటు వేసి వ్యక్తి లేదు. గతంలో టిఆర్ఎస్ 10 సంవత్సరాలు పాలించి కుటుంబం అవినీతి తప్ప నువ్వు నేను అంటూ కుటుంబ సభ్యులు ఉద్యోగాలు తప్ప కోట్లు అర్జించడం తప్ప రాష్ట్రంలో ప్రజలకు చేసిన పథకాలు వాళ్ళు చేసిన సంక్షేమ పథకాలు ఎలాంటివి కూడా జనాలకు అందలేదు. కాబట్టి రాబోయే స్థానిక ఎంపిటిసిలు, జెడ్పిటిసి స్థానాలను కచ్చితంగా బిజెపి పార్టీ గెలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జి వెంకటేశ్వర రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పాల్వాయి రాముడు, జిల్లా కన్వీనర్ డి నాగరాజ్, తిమ్మన్న, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఏవి రెడ్డప్ప, వాసు రెడ్డి, కృష్ణారెడ్డి, మురళీధర్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగపూర్ గ్రామంలో వృద్ధురాలి హత్య

## - హత్య వెనక సొంతం కొడుకు, కోడలు.





**రేవల్లి సూర్య :** వృద్ధురాలిని కొడుకు, కోడలు కొట్టి హత్య చేసిన ఘటన, నాగపూర్ గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన దొడ్డి ఎల్లమ్మ (75) వృద్ధురాలికి ముగ్గురు కూతుర్లు, కొడుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో వృద్దురాలి(తల్లి) తో గొడవపడి కొడుకు మల్లయ్య, కోడలు బోగురమ్మ ఇద్దరు కలిసి,ఆమె వెన్నెముకపై బలంగా రొట్టెపెంకు తో కొట్టి, మర్మ అవయాలపై కర్రతో క్రూరంగా దాడి చేసి హత్య చేయడం జరిగింది.అది తెలియని బంధువులు, గ్రామస్తులు దహన సంస్కారాలు చేసేందుకు మృతదేహన్ని చూడగా గాయాలు, రక్తం మరకలు ఉండటంతో కొడుకు కోడలు పై కుటుంబ సభ్యులు మృతి పై అనుమానాలు వ్యక్తం చేయడం తో శనివారం మధ్యాహ్నం తానే హత్య చేసి చంపినట్లు కోడలు గ్రామంలో చుట్టుపక్కల వారికి తెలియజేయడం జరిగింది. దీంతో గ్రామస్తులు ఒక్కసారిగా ఆమెపై గొడవకు దిగడంతో, సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని. నిందితులు మల్లయ్య, బోగురమ్మలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రామంలో ఉంటున్న మృతి చెందిన వృద్ధురాలి పెద్ద కూతురు బచ్చమ్మ, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో, సోమవారం వనపర్తి సీఐ కృష్ణయ్య. ఎస్ఐ రజిత ఘటన స్థలానికి చేరుకున్నారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాలు సేకరించి, హత్య చేసిన వారికి కఠినమైన చర్యలు తీసుకుంటామని, బాధితురాలు ఫిర్యాదు మేరకు, నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కి పంపించడం జరుగుతుందన్నారు. మృతదేహాన్ని వనపర్తి పోస్టుమార్టం కోసం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు సీఐ కృష్ణయ్య తెలిపారు.

# అత్తను హత్య చేసిన కోడలు అరెస్ట్




**వనపర్తి సూర్య ప్రతినిధి :** వృద్ధ అత్తను పిశాచిల హతమార్చిన కోడలిని వనపర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు వివరాలను వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని సిఐ కార్యాలయంలో మీడియాకు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే...

రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన దొడ్డి ఎల్లమ్మ (75) తన కోడలు బొగురమ్మతో కలిసి నివసిస్తూ వస్తోంది. ఇటీవల కాలంగా బొగురమ్మ పైసల కోసం అత్తను వేధిస్తూ గొడవలు పడుతోందని పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అక్టోబర్ 4వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో ఎల్లమ్మ ఇంట్లో ఒంటరిగా ఉన్న వేళ బొగురమ్మ ఆమెపై దాడికి దిగింది. ముందుగా చేతి కట్టెతో నడుము భాగంలో కొట్టి, అనంతరం ఇనుప పెంకుతో తల, వీపు, తొడలపై తలుపులు లేని దాడికి దిగింది.

ఎల్లమ్మ తీవ్రంగా గాయపడి, మంచంపై పడి మౌనమైపోయింది. అనంతరం ఆమె చనిపోయినట్లు నిర్ధారించుకున్న కోడలు, రక్తపు మరకలు తుడిచి తానేం చేయనట్టుగా ప్రవర్తించింది. మొదట మృతురాలి వయోవృద్ధం కారణంగా సహజ మరణంగా భావించిన కుటుంబసభ్యులు, 5వ తేదీన అంత్యక్రియల సిద్ధం సమయంలో శరీరంపై గాయాలు గమనించి అనుమానం వ్యక్తం చేశారు. బొగురమ్మను నిలదీయగా, ఆమె హత్య చేసినట్లు ఒప్పుకుంది. దీంతో గుడ్లనర్వ గ్రామంలోని తల్లిదండ్రుల ఇంటికి పారిపోయిన నిందితురాలిని, పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. నిందితురాలి వాంగ్మూలం ఆధారంగా హత్యకు ఉపయోగించిన ఇనుప పెనం, చేతి కర్ర, రక్తం తుడిచిన బట్టలను సీజ్ చేసి, పంచనామా నిర్వహించారు. ఈ కేసును చేధించడంలో వనపర్తి సీఐ కృష్ణయ్య, రేవల్లి ఎస్సై రజిత, కానిస్టేబుళ్లు అంజనేయులు, రామకృష్ణ, మౌలానాలు కీలకపాత్ర పోషించారని డీఎస్పీ వెంకటేశ్వరరావు తెలిపారు. వీరికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. సమావేశంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుంది

## - బిజెపి జిల్లా ఎన్నికల ఇంచార్జ్ బండల వెంకట రాములు



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** స్థానిక ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎలక్షన్లలో భాగంగా దరూర్ మండల అధ్యక్షుడు తిమ్మా రెడ్డి ఆధ్వర్యంలో డికె. బంగ్లా లో సన్నాహక సమావేశం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఎన్నికల ఇంచార్జ్ బండల వెంకట రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా ఎన్నికల ఇంచార్జ్ బండల వెంకట రాములు మాట్లాడుతూ..మండలం లో రాబోయే ఎంపిటిసి పదకొండు కు 11 పదకొండు, ఒక జడ్పిటిసి స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేయడం జరిగినది ఎందుకంటే రాష్ట్రంలో గత పార్లమెంటు ఎలక్షన్లలో జోగులాంబ గద్వాల జిల్లా మొత్తంలో గద్వాల్ నియోజకవర్గంలో 70 వేలకు పైగా అలంపూర్ నియోజకవర్గంలో 55 వేలకు పైగా ఓట్లు రావడం జరిగింది ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారు. ప్రతి ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలకు బిజెపి పార్టీ నుండి ఎక్కువ మొత్తంలో పోటీదారులు ఉన్నారు ఒక్కొక్క స్థానానికి ముగ్గురు ఐదు మంది వరకు పోటీదారులు ఉండడం చాలా సంతోషం ఎందుకంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలని ఒక్క పథకాన్ని కూడా నెరవేర్చలేదు కాంగ్రెస్ ను ఆ పార్టీ నాయకులను పార్టీ పథకాలను చూసి ఓటు వేసే వ్యక్తి లేడు గతంలో టిఆర్ఎస్ 10 సంవత్సరాలు పాలించి కుటుంబం అవినీతి తప్ప నువ్వు నేను అంటూ కుటుంబ సభ్యులు ఉద్యోగాలు తప్ప కోట్లు అర్జించడం తప్ప రాష్ట్రంలో ప్రజలకు చేసిన పథకాలు వాళ్ళు చేసిన సంక్షేమ పథకాలు ఎలాంటివి కూడా జనాలకు అందలేదు కాబట్టి రాబోయే స్థానిక ఎంపిటిసిలు జడ్పిటిసి స్థానాలను కచ్చితంగా గద్వాల జిల్లాలో బిజెపి పార్టీ అత్యధిక ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలు కైవసం చేసుకుంటుందని. అదేవిధంగా భారతదేశంలో 140 కోట్ల ప్రజానీకానికి కావలసిన జిఎస్టి పూర్తిగా తగ్గింపు చేసి దేశ ప్రజలకు దసరా కానుకగా ఇవ్వడం జరిగినది దీనివలన ప్రజలకు వస్తు సేవలపై పూర్తిగా పన్ను తగ్గించడం జరిగినది గ్రామాలలో వచ్చే ప్రతి సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వ పథకాలే కాబట్టి రాష్ట్ర ప్రభుత్వాలు పల్లె ప్రజలకు చేసింది ఏమీ లేదు కాబట్టి స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాజేష్ అయ్యా, కిష్టన్న కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి, ప్రబారి రజక నర్సింలు బిజెపి సీనియర్ నాయకులు సంజీవ్ భరద్వాజ్, మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, నర్సం దొడ్డి కృష్ణారెడ్డి, మర్లబీడు జనార్దన్ రెడ్డి ,శేఖర్,తదితరులు ఉన్నారు.

# బైకు అదుపుతప్పి కిందపడి వ్యక్తి మృతి



**కోడేరు, సూర్య న్యూస్:** పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన భరత్ (39) అనే వ్యక్తి ఆదివారం సాయంత్రం పసుపుల గ్రామానికి కల్లు పార్సెల్ తీసుకుపోవడానికి వచ్చి పసుపుల శివారులో గల మలుపు దగ్గర బైకు అదుపుతప్పి కిందపడి తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీశ్వర్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# జేఏసీ నాయకులపై కేసులు కొట్టివేత




**కోయిలకొండ మేజర్ న్యూస్:** ఆరున్నర సంవత్సరాల క్రితం మహబూబ్నగర్ జిల్లాలోనే కోయిలకొండ మండలం కొనసాగాలని ఉద్యమం చేస్తున్న సమయంలో జేఏసీ నాయకులపై పోలీసులు పెట్టిన కేసు సోమవారం కొట్టి వేయడం జరిగింది. అనంతరం గార్లపాడు దగ్గర కోర్టు కేసు కొట్టివేయడంతో సంబరాలు చేసుకోవడం జరిగింది. అనంతరం జేఏసీ నాయకులను శాలువలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, మండల ఉద్యమకారులు వెంకట్ రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, యాది రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, వార్డ్ మెంబర్ ఎన్నికల కోసం ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా అడిషనల్ ఎలక్షన్ ఆఫీసర్, ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ఆధ్వర్యంలో, మండలంలోని దాదాపు 139 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు శిక్షణ పొందారు. ధనుంజయ గౌడ్ మాట్లాడుతూ, ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడంలో శిక్షణలు ఎంతో ముఖ్యమైనవి. శిక్షణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ ప్రాంతాల్లో విజయవంతంగా ఎన్నికలు నిర్వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఓటీలుగా గోపాల్, కృష్ణ, సత్యపాల్, బన్నేష్, అలాగే పంచాయతి సెక్రటరీ శ్రీనివాసరావు, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# హైకోర్టు చీఫ్ జస్టిస్ ను కలిసిన వనపర్తి న్యాయవాదులు.



**వనపర్తి సూర్య న్యూస్, :** వనపర్తి జిల్లా కోర్టు భవన నిర్మాణానికి శంకుస్థాపన పర్చువల్‌గా ప్రారంభించిన తెలం గాణ రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అప్రేష్ కుమార్ సింగ్ ను వనపర్తి బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం హైదరాబాదులో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. న్యాయవ్యవస్థ అభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న శ్రద్ధ, న్యాయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్న దృష్టికోణం ప్రశంసనీయం అని న్యాయవాదులు అన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, సీనియర్ న్యాయవాదులు గోపాల్ రెడ్డి, కె. తిరుపతయ్య, ఎండి. నిరంజన్ బాబా, నాచానల్లీ రాజు, రామన్నగారి వెంకటేశ్వర రెడ్డి, నరేందర్ బాబు, ఎం.ఏ. కలీం, తరుణ్, మల్లేశ్ యాదవ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు. బార్ సభ్యులు మాట్లాడుతూ "వనపర్తి జిల్లాకు జిల్లా కోర్టు భవనం అనేది ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడంలో కీలకంగా నిలుస్తుంది. ముఖ్య న్యాయమూర్తి తీసుకుంటున్న చర్యలు న్యాయ రంగానికి మార్గదర్శకంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.

# సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తిపై దాడి న్యాయవ్యవస్థకు భంగం

## - సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు

**పాలమూరు సూర్య న్యూస్:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ పై దాడి యత్నం చేయడం న్యాయవ్యవస్థకు భంగం కలిగించడమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన న్యాయమూర్తి పై దాడికి పాల్పడటాన్ని సిపిఎం పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.రాజ్యాంగ బద్దమైన న్యాయవాద వృత్తిలో ఉంటూ గౌరవ సిజెఐ గవాయ్ పై చెప్పుతో దాడికి యత్నించడం దుర్మార్గమని, అత్యంత సిగ్గుచేటని పేర్కొన్నారు. దాడికి పాల్పడ్డ వ్యక్తిపై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. దర్మం పేరుతో అధర్మంగా దాడులు చెయ్యడం ఏమిటని ప్రశ్నించారు. సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయ మూర్తికే రక్షణ లేదంటే అణగారిన వర్గాలపై వివక్ష, దాడులు, దౌర్జన్యాలు అంతమయ్యేది ఎన్నడని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఉన్మాదం తలకెక్కిన మతోన్మాదులు దళితులపై అనేక రకాలుగా అఘాయిత్యాలు చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ భావజాలం, సనాతన ధర్మ ఉన్మాదంతోనే ప్రధాన న్యాయమూర్తిపై ఉద్దేశపూర్వకంగా దాడి చేసి న్యాయవాద వృత్తికే కళంకం తెచ్చాడని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రధానన్యాయ మూర్తిపై చెప్పుతో దాడికి పాల్పడిన వ్యక్తిని న్యాయవాద వృత్తినుండి శాశ్వతంగా తొలగించాలని, దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# జాతీయస్థాయి యోగా పోటీల్లో పాల్గొననున్న వెంకటేష్ కు ఘన సన్మానం

**పాలమూరు సూర్య న్యూస్:** ఈనెల 12వ తేదీ వరకు యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా గోల్డెన్ జూబ్లీ సందర్భంగా జాతీయస్థాయి స్పోర్ట్స్ యోగ చాంపియన్షిప్ పోటీలకు ఎంపికైన కోటకద్ర వెంకటేష్ ను ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.పి. వెంకటేష్, హనుమాన్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ శ్రావణ్ కుమార్ సోమవారం పూలదండలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. జాతీయస్థాయిలోని ప్రతిభ చాటి జిల్లా పేరు ప్రఖ్యాతులు నిలబెట్టాలని, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కర్ణాటక రాష్ట్రం మైసూర్ లోని శ్రీ గణపతి సచ్చితానంద ఆశ్రమంలో యోగా పోటీలు జరుగుతున్నాయని వారు తెలిపారు. కార్యక్రమంలో వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, క్రీడాకారులు రమేష్ చందర్, వి ఎస్ఆర్ కె వర ప్రసాద్, జగదీష్, బాలు, కరుణాసాగర్, పొట్టి సురేష్ చందర్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీ కార్యదర్శులు జాగ్రత్తలు పాటించాలి



**వంగూరు సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ రాజ్ డి ఈ చంద్రకళ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో బ్రహ్మచారి తహసీల్దార్ మురళీమోహన్ మాట్లాడుతూ స్థానిక సంస్థల జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచి వార్డ్ మెంబర్స్ ఎన్నికల్లో పంచాయతీ కార్యదర్శులు చాలా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మోడల్ కోడ్ కాండక్ట్ గురించి వివరిస్తూ ప్రచార సందర్భంలో వాడే వాహనాలకు మైక్స్ కి పర్మిషన్ ఉందా లేదా చెక్ చేయాలని పర్మిషన్ లేకుండా కటౌట్స్ ప్రచారసామాగ్రిప్రదర్శించరాదని వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పంచాయతీ కార్యదర్శులు పోలీస్ డిపార్ట్మెంట్ పాల్గొనడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు.



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర వస్తున్న వేళ పేట నియోజకవర్గం లో కాంగ్రెస్ లోకి వలసలు మొదలు అయ్యావంటూ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. దామరగిద్ద మండలంలోని మొగల్ మడ్కా గ్రామం నుండి బీ ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి నారాయణ పేట పార్టీ కార్యాలయంలో ఇంచార్జీ శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 10 మంది బిఆర్ ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ ఎంపీటీసి సర్పంచ్ వార్డ్ మెంబర్లు అలాగే ఉప సర్పంచ్ స్థానాలు అత్యధిక స్థానాలు గెలుపొందుతారు అని ధీమా వ్యక్తం చేసారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండలంలోని బెక్కర గ్రామానికి చెందిన భాషామోని చిన్న జంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణ సాయంగా 3వేల రూపాయల నగదును సోమవారం తన అనుచరుల ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు. నియోజవర్గంలోని పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన ఉప్పల చాటబుల్ ట్రస్టు ద్వారా తన వంతుగా ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి అధ్యక్షుడు దారమోని గణేష్, మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వరయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, బాలస్వామి, సాయిబాబు, బాలరాజు, మల్లేష్, జంగయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించాలి మండల విద్యాశాఖాధికారి బషీర్ అహ్మద్



**లింగాల,సూర్య న్యూస్:** విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించే విధంగా ఉపాధ్యాయులు బోధించినప్పుడే విద్యార్థుల నుండి మంచి ఫలితాలు పొందవచ్చునని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని అప్పాయిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తరగతి గదుల వారిగా తరగతి గదులను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను అదేవిధంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బియ్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించి శుభ్రమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనాన్ని సిద్ధం చేయాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరా మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పెంచాలన్నారు. ఎఫ్ ఏ 2 మార్కులు ఆన్లైన్లో ఖచ్చితంగా అప్లోడ్ చేయాలని కోరారు. విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగు పరిచేవిధంగా చర్యలు చేపట్టాలని అందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి పాఠశాలలకు పంపే విధంగా చెప్పాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 8 న కబడ్డీ పోటీలకు క్రీడాకారులఎంపిక

**మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్ :** జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అండర్ 19 కబడ్డీ బాలబాలికలకు ఈ నెల 8 న సెలక్షన్స్ ఉంటాయని ఎస్ జి ఎఫ్ సెక్రటరీ డా శారదా భాయి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.బాలికలు 65 కేజీలు బాలురు 70 కేజీల లోపు ఉన్నవారు టెన్త్ క్లాస్ మెమో బోనఫైడ్ ఆధార్ జిరాక్స్ తో పాటు నాలుగు ఎలిజిబిలిటీ ఫార్మ్స్ తో డిఎస్ఏ గ్రౌండ్ మహబూబ్నగర్ లో ఉదయం 9 గంటలకు రిపోర్టు చేయాలన్నారు.కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ కురుమూర్తిని సంప్రదించాలన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన దొడ్డిపల్లిలో చోటుచేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దొడ్డిపల్లి గ్రామానికి చెందిన సంపంగి శివకుమార్(20)అనే యువకుడు ఈ మధ్యకాలంలో ఇంటి నిర్మాణానికి,బొలెరో వాహనం కొనుగోలుకు అప్పులు చేసి ఆ అప్పులు తీర్చలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా బాధపడుతూ ఆదివారం ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇంటిపైన గల గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.శివకుమార్ తల్లి పద్మమ్మ సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల పోస్టర్లు కరపత్రాల ముద్రణలో ఎన్నికల కమిషన్ ఆదేశాలు తప్పనిసరిగా పాటించాలి..

**- ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకుల సమావేశంలో జాయింట్ కలెక్టర్ కిమ్య నాయక్...**





**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచార పోస్టర్లు, కరపత్రాల ముద్రణలో ఎన్నికల కమిషన్ నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ ప్రింటింగ్ ప్రెస్ యజమానులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో జారీకానున్న నేపథ్యంలో సోమవారం వనపర్తి జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించి ప్రచార సందర్భంగా కరపత్రాలు, పోస్టర్ల ముద్రణలో ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రచార సామాగ్రి అయిన పోస్టర్లు, కరపత్రల్లో ఎక్కడ కులం, మతపరమైన అంశాలను ప్రస్తావించరాదని, అదేవిధంగా వ్యక్తిగత విమర్శలు లేకుండా చూసుకోవాలని సూచించారు. పబ్లిషర్ నుండి ఫారం- ఎ లో డిక్లరేషన్ తీసుకోవాలని, ఫారం ఎ, బి తో పాటు ముద్రించిన 4 కర పత్రాలను జతపరచి మండల కార్యాలయానికి లేదా కలెక్టరేట్ కు పంపించాలని సూచించారు. ముద్రించిన కరపత్రం లేదా గోడ పత్రిక పై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా ఖచ్చితంగా పేర్కొనాలని, ఎన్ని పేజీలు ముద్రించారు, అందుకు తీసుకున్న పైకం ఎంత అనే వివరాలు ఫారం - బి లో చూపెట్టాలని సూచించారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నామలై యూనివర్సిటీ నుంచి పీయూ అధ్యాపకురాలికి డాక్టరేట్



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** మానవాళి సంక్షేమం, ఆరోగ్యం, ప్రకృతి సంరక్షణను ఆకాంక్షిస్తూ 'ఇన్ సిలికో బయోయాక్టివిటీ ప్రిడిక్షన్ డెవలప్మెంట్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫ్ డ్రగ్స్ ఫార్ములేషన్ ఫర్ ఎన్హాన్స్ తెరపెటిక్ 'అవుట్కమ్స్' అనే అంశంపై చేసిన పరిశోధనకు పీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బి.స్వాతికి తమిళనాడు అన్నామలై యూనివర్సిటీ పీహెచ్డి ప్రధానం చేసింది. సోమవారం పీయూ ఫార్మసీ సిబ్బంది ప్రొ డా స్వాతిని అభినందించారు.వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన బి.స్వాతి పాలమూరు యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వర్తిస్తున్నారు. చెట్లు వాటి ఉపయోగాలు, రోగాలను నయం చేయడానికి చెట్లలోని ఏ కెమికల్ ఉపయోగపడుతుంది.. దానిని సమాజానికి ఏ విధంగా వాడుకలోకి తీసుకురావాలనే అంశాలపై తమిళనాడులోని అన్నామలై యూనివర్సిటీలో గైడ్ టీచర్ డా. ఎం. మేనక పర్యవేక్షణలో పరిశోధన చేశారు. పరిశోధన పూర్తి కావడంతో డాక్టరేట్ సాధించింది. బి.రవీందర్, మీనా దంపతులు కుమార్తె బి. స్వాతిని ఫొటో స్టూడియో నడుపుతూ చదివించారు. పాఠశాల విద్యాభ్యాసం వనపర్తిలోని సెయింట్ థామస్ హైస్కూల్లో పూర్తి చేసింది. రావ్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్, బిఫార్మసి శ్రీసరోజినీ రాములమ్మ ఫార్మసీ కళాశాలలో, ఎంఫార్మసీ ఘట్ కేసర్లోని మథర్ థెరిస్సా ఫార్మసీ కళాశాలలో పూర్తి చేశారు. తల్లిదండ్రుల కష్టాన్ని కళ్లార చూసిన స్వాతి తన కుటుంబ ఉన్నతికి కృషిచేస్తూనే సమాజ సంక్షేమానికి ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ బి, స్వాతిని పీయూ వైస్ ఛాన్స్ లర్, పీయూ రిజిస్ట్రార్, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్, సీఓఈ, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, బోధన, బోధనేతర ఉద్యోగులు అభినందించారు.

## గ్రంధాలయాలు దేవాలయాలతో సమానం :వి రజని జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్




**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** గ్రంధాలయాలు దేవాలయాలతో సమానం అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రం లోని జిల్లా గ్రంథాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పుస్తక పాఠకులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో కార్యదర్శి మాట్లాడుతూ పిల్లలు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల కనీస అవసరాలను తీర్చకపోయిన వారికి గృహంలో స్థానం కల్పించకపోయినా "తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం, 2007" ప్రకారం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కు తమ పిల్లలనుండి నెలకు సరిపడు డబ్బులు ఇప్పించాలని మెయింటెనెన్స్ కంప్లైంట్ ఇవ్వవచ్చు అని తెలియజేశారు. అత్యధికంగా పదివేల రూపాయల వరకు మెయింటెనెన్స్ అమౌంట్ కోరవచ్చని తెలిపారు. ఎవరైనా తల్లిదండ్రులను నిరాశ్రయులను చేస్తే 14567 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా బాల్యవివాహాల నిషేధ చట్టం మరియు మోటార్ వాహనాల చట్టం గురించి వివరించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పనితీరు గురించి మరియు ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు , విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏం రఘు, గ్రంథాలయ కార్యదర్శి వెంకటయ్య మరియు గ్రంథాలయ ఇంచార్జ్ తేజ పాల్గొన్నారు.

## వాసవి మాతను దర్శించుకున్న రావుల చంద్రశేఖర్ రెడ్డి



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బుచ్చ్య శెట్టి, పట్టణ అధ్యక్షులు మహేష్. రావులను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్ ను రావుల చంద్రశేఖర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. సోమవారం ఉదయం రావుల. బ్రదర్స్. బీచుపల్లి క్షేత్రంలో ఆంజనేయ స్వామికి, శివుడికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు డి.శంకర్, విజయభాస్కర్, ఆర్యవైశ్య యువజన. అధ్యక్షుడు.రాజేంద్రప్రసాద్, వినోద్ కుమార్, పుల్లయ్య శెట్టి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు, నాయకులు కర్రెస్వామి, వడ్డె రమేష్, ఎల్లయ్య, వడ్డె ఈశ్వర్, రాజశేఖర్, సాయినాథ్, వేణు, గోవిందు నాయుడు, మధు, మొగులయ్య, వీరస్వామి, మోహన్, మాధవ రెడ్డి, సురేష్, అంజి, అఖిల్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757